


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
ఏప్రిల్ 27, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# ట్రంప్ విందులో కాల్పులు



వైట్‌హౌస్ డిన్నర్‌లో కాల్పుల కలకలం

గందరగోళంలో వైన్ బాటిళ్లు పట్టుకెళ్లిన కొందరు అతిథులు

అధ్యక్షుడు ట్రంప్‌ను సురక్షితంగా తరలించిన భద్రతా సిబ్బంది

నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

జర్నలిస్టుల తీరుపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు

వాషింగ్టన్ : వాషింగ్టన్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌లో కాల్పుల కలకలం రేగగా, మరోవైపు కొందరు చేసిన పని తీవ్ర వివాదాస్పదమైంది. ప్రాణభయంతో పరుగులు తీయాల్సిన సమయంలో, కొందరు టేబుళ్లపై ఉన్న ఖరీదైన వైన్ బాటిళ్లను చేతుల్లో పట్టుకుని బయటకు వెళ్లడం కెమెరాల్లో రికార్డయింది. ఈ వీడియోలు వైరల్ కావడంతో జర్నలిస్టుల తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం రాత్రి వాషింగ్టన్ హిల్టన్ హోటల్‌లో ఈ వార్షిక విందు జరిగింది. దీనికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రథమ మహిళ, ఉన్నతాధికారులు, జర్నలిస్టులు, ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమం జరుగుతుండగా బాల్‌రూమ్ సమీపంలో ఒక్కసారిగా కాల్పుల శబ్దం వినిపించడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై ట్రంప్ దంపతులను అక్కడి నుంచి సురక్షితంగా తరలించారు. అతిథులంతా భయంతో బయటకు పరుగులు తీశారు. ఈ గందరగోళం మధ్యే కొందరు అతిథులు, టేబుళ్లపై ఉన్న వైన్, షాంపేన్ బాటిళ్లను తీసుకుని వెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై నెటిజన్లు తీవ్రంగా మండిపడ్డారు. "విపత్తులో

(మిగతా 2వ పేజీలో)



## ఇక మా టైం మొదలైంది: కవిత

తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్‌ఎస్) పేరుతో కవిత కొత్త పార్టీ

'మీ టైం అయిపోయింది, మా టైం మొదలైంది' అంటూ సంచలన ట్వీట్

పార్టీ ఆవిర్భావ సభలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లపై తీవ్ర విమర్శలు

తండ్రి కేసీఆర్ పార్టీ పాత పేరుతోనే కొత్త రాజకీయ ప్రయాణం




## అజారుద్దీన్, కోదండరాంలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసిన గవర్నర్

ఊపిరి పీల్చుకున్న కాంగ్రెస్ సర్కారు!

గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీల నియామకం

మహ్మద్ అజారుద్దీన్, కోదండరాంలను నామినేట్ చేసిన గవర్నర్

ఈ నెల 30లోగా ఎన్నిక కాకపోతే అజార్ మంత్రి పదవి కోల్పోయే ప్రమాదం

కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల తుది తీర్పునకు లోబడి నియామకాలు

హైదరాబాద్: తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ప్రొఫెసర్ ఎం. కోదండరాంలను గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యులుగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదివారం నామినేట్ చేశారు. ఈ నియామకాలు కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల తుది తీర్పునకు లోబడి ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. డి. రాజేశ్వర్ రావు, ఫారూఖ్ హుస్సేన్‌ల పదవీకాలం 2023 మే 27న ముగియడంతో ఏర్పడిన ఖాళీలను వీరితో భర్తీ చేశారు. ఈ నియామకం ముఖ్యంగా మంత్రి అజారుద్దీన్‌కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి

(మిగతా 2వ పేజీలో)

## సెన్సస్ 2027: తన వివరాలు స్వయంగా నమోదు చేసిన సీఎం రేవంత్

తెలంగాణలో సెన్సస్ 2027 సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభం

స్వయంగా వివరాలు నమోదు చేసుకుని కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్

కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో మే 10 వరకు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం

తెలంగాణకు తొలి, దేశానికి మొదటి డిజిటల్ జనగణన ఇదే

ఈసారి జనాభా లెక్కల్లో కులగణన కూడా చేపట్టనున్న అధికారులు



హైదరాబాద్, ఏప్రిల్ 27: తెలంగాణలో సెన్సస్ 2027 ప్రక్రియ ఆదివారం అధికారికంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన వివరాలను అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా నమోదు చేసి, సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వయం నమోదు) ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని

(మిగతా 2వ పేజీలో)



## బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం రాష్ట్రవ్యాప్తంగా జెండా పండుగ జరపాలని కేటీఆర్ పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 27: బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నియోజకవర్గం మరియు జిల్లా కేంద్రాల్లో పార్టీ జెండాలను ఎగురవేయాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రేపు (ఏప్రిల్ 27న) హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం జరుగుతుందని తెలిపారు. ఇటీవల జగిత్యాలలో నిర్వహించిన భారీ బహిరంగ సభ నేపథ్యంలో, ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు ఈసారి ప్లీనరీ సమావేశాన్ని కేవలం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికే పరిమితం చేసినట్లు కేటీఆర్ వెల్లడించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,

(మిగతా 2వ పేజీలో)

## గూగుల్ రాకతో విశాఖకు విశ్వఖ్యాతి... ఈ నెల 28న సీఎం చంద్రబాబు శంకుస్థాపన



విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు

ఈ నెల 28న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు

15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో నిర్మాణం

1 గిగావాట్ సామర్థ్యంతో రానున్న హైపర్ స్కేల్ సెంటర్

భారీగా ఉపాధి అవకాశాలు.. టెక్ హబ్‌గా ఏపీ

విశాఖపట్నం: ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెడుతోంది. 1995–2004 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ హబ్‌గా మార్చిన చంద్రబాబు, ఇప్పుడు నవ్యాంధ్రప్రదేశ్‌లో మరో భారీ టెక్ విప్లవానికి నాంది పలుకుతున్నారు. అంతర్జాతీయ టెక్ దిగ్గజం గూగుల్ తన ఏఐ డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తుండటమే దీనికి నిదర్శనం. ఈ నెల 28వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా విశాఖ జిల్లా తర్లువాడ వద్ద ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనుంది. ఇది కేవలం ఒక డేటా సెంటర్ కాదు, ఆసియా ఖండానికే కీలకమైన ఏఐ గేట్‌వేగా విశాఖను మార్చబోయే ఒక చారిత్రాత్మక ఘట్టం. ఈ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో అంతర్జాతీయ టెక్నాలజీ పటంలో విశాఖ నగరానికి శాశ్వత స్థానం లభించనుంది. ఫలితంగా, పోర్టు నగరంగా ప్రసిద్ధి చెందిన విశాఖ, ఇకపై "డేటా సిటీ"గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందనుంది.

### దేశ చరిత్రలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐ

గూగుల్ ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా

(మిగతా 2వ పేజీలో)

## చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్తున్న చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం




యాదాద్రి జిల్లా ఆలేరు వద్ద ఘటన

రైలులోని S5 కోచ్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు

ప్రాణభయంతో రైలు నుంచి కిందకు దూకేసిన ప్రయాణికులు

పలువురికి స్వల్ప గాయాలు, తప్పిన ప్రాణనష్టం

## 'బెంగాల్‌లో గూండారాజ్.. ప్రజాస్వామ్యం ఖూనీ!' రాహుల్



అసన్సోల్‌లో కాంగ్రెస్ కార్యకర్త దారుణ హత్య

టీఎంసీ గూండాల పన్నాగమని రాహుల్ ఆరోపణ

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం: మంత్రి పొన్నం ప్రభాకర్

రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపామని వెల్లడి

కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటనకు అంగీకరించినట్లు వెల్లడి

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్న మంత్రి



## నూతన జోనల్ కమిషనర్ గా నారాయణ్ అమిత్ మలెంపాటి....

### శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన నారాయణ్ అమిత్ మలెంపాటి....



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

జీ.ఎచ్.ఎమ్ సీ.పరిధిలోని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్గా నారాయణ్ అమిత్ మలెంపాటి, ఐఏఎస్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఉత్తర్వులు. (జీ ఓ.)నంబర్ 542 ప్రకారం ఆయన ఈ పదవిలో నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయనకు శేరిలింగంపల్లి సర్కిల్-49 డిప్యూటీ కమిషనర్ సేవ ఇస్లావత్ పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యాలయం మరియు సర్కిల్-49 కు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన సిబ్బందితో సమావేశమై జోనల్ పరిధిలోని పరిపాలన, అభివృద్ధి పనుల గురించి ప్రాథమికంగా చర్చించారు.

## తెలంగాణ పదో తరగతి పబ్లిక్ పరీక్షల 2026 మూల్యాంకనం పూర్తి.. ఫలితాలు ఎప్పుడంటే?




రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 16తో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే సమాధాన పత్రాల మూల్యాంకనం కూడా ముగిసింది. పేపర్ల స్కానింగ్ కూడా ముగిసిన వెంటనే మార్కుల క్రోడీకరణ (ట్యాబ్యులేషన్) చేపడతారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే పదో తరగతి ఫలితాలు మే మొదటి వారంలో వెల్లడించేందుకు విద్యాశాఖ ముమ్మరంగా ఏర్పాట్లు..హైదరాబాద్, ఏప్రిల్ 27: తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 16తో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే సమాధాన పత్రాల మూల్యాంకనం కూడా ముగిసింది. పేపర్ల స్కానింగ్ కూడా ముగిసిన వెంటనే మార్కుల క్రోడీకరణ (ట్యాబ్యులేషన్) చేపడతారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే పదో తరగతి ఫలితాలు మే మొదటి వారంలో వెల్లడించేందుకు విద్యాశాఖ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు మే మొదటి వారంలో ఫలితాలను ప్రకటించేందుకు వేగంగా కసరత్తు చేస్తున్నారు. ఎటువంటి అడ్డంకులు లేకుంటే మే 4 లేదా 5వ తేదీల్లో అధికారికంగా ఫలితాలు విడుదల చేయాలని విద్యాశాఖ భావిస్తుంది.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,28,239 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాశారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచే జవాబు పత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఏప్రిల్ 25వ తేదీతో మూల్యాంకనం ప్రక్రియ ముగిసింది. మార్కుల క్రోడీకరణకు పది రోజుల సమయం పడుతుంది. ఈ ప్రక్రియను కూడా కాస్త వేగంగానే పూర్తి చేసి అనుకున్న దానికంటే ముందుగానే ప్రకటించాలని విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. ఫలితాలు విడుదలైన తర్వాత అధికారిక వెబ్ సైట్ తో పాటు టీవీ9 తెలుగు వెబ్ సైట్ లోనూ టెన్త్ రిజల్ట్స్ చెక్ చేసుకోవచ్చు.ఫలితాలను ఎస్సెస్సీ బోర్డు ఈ విద్యాసంవత్సరం నుంచి అధికారిక వెబ్సైట్తోపాటు వాట్సాప్లోనూ తెలుసుకునే వెసులుబాటు కల్పిస్తుంది. ఇప్పటికే హాల్టికెట్లను సైతం వాట్సాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకొనే వెసులుబాటు కల్పించిన బోర్డు ఫలితాలను సైతం వాట్సాప్ ద్వారా తెలుసుకొనే సదుపాయం కల్పించింది. వాట్సాప్ ద్వారా హాల్టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలంటే 80969 58096 నంబర్కు 'ఎఱ' అని మెసేజ్ పంపించాలి. ఆ తర్వాత ఎస్సెస్సీ రిజల్ట్స్ అని టైప్చేసి హాల్టికెట్ నంబర్, ఇతర వివరాలు నమోదు చేయాలి. ఆ వెంటనే ఫలితాలు స్క్రీన్పై ప్రత్యక్షమవుతాయి.ఎపర్ల స్కానింగ్ కూడా ముగిసిన వెంటనే మార్కుల క్రోడీకరణ (ట్యాబ్యులేషన్) చేపడతారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే పదో తరగతి ఫలితాలు మే మొదటి వారంలో వెల్లడించేందుకు విద్యాశాఖ ముమ్మరంగా ఏర్పాట్లు..హైదరాబాద్, ఏప్రిల్ 27: తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 16తో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే సమాధాన పత్రాల మూల్యాంకనం కూడా ముగిసింది. పేపర్ల స్కానింగ్ కూడా ముగిసిన వెంటనే మార్కుల క్రోడీకరణ (ట్యాబ్యులేషన్) చేపడతారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే పదో తరగతి ఫలితాలు మే మొదటి వారంలో వెల్లడించేందుకు విద్యాశాఖ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు మే మొదటి వారంలో ఫలితాలను ప్రకటించేందుకు వేగంగా కసరత్తు చేస్తున్నారు. ఎటువంటి అడ్డంకులు లేకుంటే మే 4 లేదా 5వ తేదీల్లో అధికారికంగా ఫలితాలు విడుదల చేయాలని విద్యాశాఖ భావిస్తుంది.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,28,239 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాశారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచే జవాబు పత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఏప్రిల్ 25వ తేదీతో మూల్యాంకనం ప్రక్రియ ముగిసింది. మార్కుల క్రోడీకరణకు పది రోజుల సమయం పడుతుంది. ఈ ప్రక్రియను కూడా కాస్త వేగంగానే పూర్తి చేసి అనుకున్న దానికంటే ముందుగానే ప్రకటించాలని విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. ఫలితాలు విడుదలైన తర్వాత అధికారిక వెబ్ సైట్ తో పాటు టీవీ9 తెలుగు వెబ్ సైట్ లోనూ టెన్త్ రిజల్ట్స్ చెక్ చేసుకోవచ్చు.ఫలితాలను ఎస్సెస్సీ బోర్డు ఈ విద్యాసంవత్సరం నుంచి అధికారిక వెబ్సైట్తోపాటు వాట్సాప్లోనూ తెలుసుకునే వెసులుబాటు కల్పిస్తుంది. ఇప్పటికే హాల్టికెట్లను సైతం వాట్సాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకొనే వెసులుబాటు కల్పించిన బోర్డు ఫలితాలను సైతం వాట్సాప్ ద్వారా తెలుసుకొనే సదుపాయం కల్పించింది. వాట్సాప్ ద్వారా హాల్టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలంటే 80969 58096 నంబర్కు 'ఎఱ' అని మెసేజ్ పంపించాలి. ఆ తర్వాత ఎస్సెస్సీ రిజల్ట్స్ అని టైప్చేసి హాల్టికెట్ నంబర్, ఇతర వివరాలు నమోదు చేయాలి. ఆ వెంటనే ఫలితాలు స్క్రీన్పై ప్రత్యక్షమవుతాయి.

# ఉద్యమం నుంచి పుట్టిన పార్టీకి ప్రజలే బలం.... ప్రజలే భవిష్యత్తు

- బిఆర్ఎస్ పార్టీ 26 ఏళ్ల సేవలను స్మరించుకుంటూ.. భవిష్యత్తులో మరింత శక్తివంతంగా ముందుకెళ్దాం
- బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్





వార్త మిర్రర్ స్టేట్ బ్యూరో




టిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, భువనగిరి మాజీ ఎమ్మెల్యే మన పైళ్ళ శేఖర్ రెడ్డి పిలుపు మేరకు గ్రామ గ్రామాల ఘనంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కోరారు. ఈనెల 27వ తేదీన ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటలకు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు వచ్చి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఘనంగా ఎగరవేయాలని కోరారు. పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగల నిర్వహించాలని సూచించారు. కేసీఆర్ ఆధ్వర్యంలో అలుపెరగని పోరాటం చేసి తెలంగాణను సాధించుకోవడంతోపాటు అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే ముందు వరుసలో నిలపడం జరిగిందని అన్నారు. ఉద్యమం నుంచి పుట్టిన పార్టీకి ప్రజలే బలం.. ప్రజలే భవిష్యత్తు అని బిఆర్ఎస్ పార్టీ 26 ఏండ్ల సేవలను స్మరించుకుంటూ భవిష్యత్తులో మరింత శక్తివంతంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు

# టిఆర్ఎస్ అంటేనే తెలంగాణ రాబందుల సేన.. శవరాజకీయాలకు కేరాఫ్ అడ్రస్.!

- అధికారంలో ఉన్నప్పుడు మౌనం... ఇప్పుడు ప్రజా సమస్యలపై చర్చ..! ఇది సేవ కాదు రాజకీయ నాటకం.!
- కవిత దమ్ముంటే బహిరంగ చర్చకు సిద్ధమా- ఏ.పీ టీ.ఎస్ మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బోయలపల్లి రేఖ గౌడ్ సవాల్





వార్త మిర్రర్ స్టేట్ బ్యూరో

రేవంత్ రెడ్డి హిట్లర్ కాదు, హిస్టరీ మేకర్.. కర్కోటకుడు కాదు... కల్వకుంట్ల కబంధ హస్తాల నుండి తెలంగాణను విముక్తి చేసిన కారణజన్ముడు రేవంతన్న అని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రేఖ బోయినపల్లి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కవిత దమ్ముంటే చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కవిత నువ్వు అధికారం లో ఉన్నప్పుడు కస్టోడియల్ డేత్స్ గురుకుల మరణాలు గుర్తుకొచ్చాయా.! రాజకీయ స్వార్థం కోసం ప్రజల భావోద్వేయాలను వాడుకునే వ్యవస్థగా మారిపోయింది. అధికారంలో ఉన్నప్పుడు మౌనం.. ఇప్పుడు ప్రజా సమస్యల పైన చర్చ... నీది సేవ కాదు రాజకీయ నాటకం.. 2014-2023 మధ్య జరిగిన కస్టోడియల్ డెత్, గురుకుల మరణాలు నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోయిన పసిపిల్లలు అప్పుడు ఎందుకు స్పందించలేదు..! ఇప్పటికైనా సరే దమ్ముంటే బహిరంగ చర్చకు సిద్ధమా.! కవిత నేను సిద్ధం అని ఆగ్రహం వ్యక్తం చేశారు డాక్టర్ బోయినపల్లి రేఖ గౌడ్

# హైదరాబాదీలకు బిగ్ అలర్ట్.. ఆ రూట్‌లో ట్రాఫిక్ ఆంక్షలు.. ఎప్పటివరకంటే?

హైదరాబాద్లోని వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులకు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ఉప్పల్ నుంచి నారపల్లి వరకు సుమారు 6.2 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల నేపథ్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆదివారం నుంచే ఈ ఆంక్షల్లో అమల్లో ఉంటాయని.. ఈ నేపథ్యంలో వాహనదారులకు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు.ఉప్పల్ రింగ్ రోడ్డు మీదుగా ప్రయాణించే వాహనదారులకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక సూచనలు జారీ చేశారు. ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద విద్యుత్ జంక్షన్ సమీపంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు జరుగుతుండటంతో, ఉప్పల్ నుంచి వరంగల్ వెళ్లే ప్రధాన మార్గాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. అలాగే గతంలో ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ఉన్న బస్టాండ్ను తాత్కాలికంగా నల్లచెరువు కట్ట వద్దకు మార్చినట్టు తెలిపారు. ఇకపై వరంగల్, హన్మకొండ, యాదగిరిగుట్ట మార్గాల్లో వెళ్లే బస్సులు అక్కడికే వస్తాయని అధికారులు స్పష్టం చేశారు.సికింద్రాబాద్ నుంచి వరంగల్ మధ్య రాకపోకలు సాగించే భారీ వాహనాలు హబ్సిగూడ చౌరస్తా వద్ద మళ్లింపు ఉంటుందని తెలిపారు. ఈ వాహనాలు ఇక్కడి నుంచి నాచారం, మల్లాపూర్, ఐఓసీ మీదుగా చెంగిచర్ల




చేరుకుని, అక్కడి నుంచి నేషనల్ హైవేకి వెళ్లాల్సి ఉంటుందన్నారు.అలాగే చిన్న వాహనాలు ఉప్పల్ ఇందిరాగాంధీ పార్కు వద్ద నుంచి లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనుక వైపు ఉన్న రోడ్డు ద్వారా వరంగల్ రహదారికి చేరుకోవచ్చని సూచించారు.ఇక బోడుప్పల్ నుంచి వచ్చే వాహనాలు ఏషియన్ థియేటర్ వద్ద నుంచి భగాయత్ లేఅవుట్ మీదుగా నాగోల్ వెళ్లాల్సి ఉంటుందని.. బైక్‌లు నాగోల్ మెట్రో స్టేషన్ పిల్లర్ నంబర్ 81, 813ల మీదుగా ఉప్పల్, సికింద్రాబాద్ వైపు వెళ్లాలని సూచించారు.అలాగే బోడుప్పల్ నుంచి వచ్చే పెద్ద వాహనాలు నాగోల్ బ్రిడ్జి కింద యూ-టర్న్ తీసుకుని ఉప్పల్ వైపు రావాల్సి ఉంటుంది. కాబట్టి ప్రయాణికులు, వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి, పైన పేర్కొన్న ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

# ఇటిక్యాల హిందూ సమ్మేళన సమితి నూతన కార్యవర్గం నియామకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 26 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గ్రామంలో గల గ్రామ అభివృద్ధి కమిటి, హిందూ బంధువుల అభీష్టం మేరకు వచ్చే నెల-5 న మంగళవారం నిర్వహించాలని నిర్ణయించినట్లు గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అనుపురం లింబాద్రిగౌడ్ లు తెలిపారు. ఆదివారం కార్యక్రమ నిర్వహణ గూర్చి సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అధ్యక్షతన పంచాయితీ కార్యాలయంలో చర్చ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా హిందూ సమ్మేళన ఆధ్యాత్మిక కార్యక్రమ కమిటీ అధ్యక్షులుగా బద్దం మహేందర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి బయ్యని అంజి, కోశాధికారిగా చౌడారపు సంతోష్, మహిళా ప్రతినిధులు, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యనిర్వాహ సభ్యులు, ప్రతినిధులు గా మరో 25 మందితో కమిటీ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. హిందూ సమ్మేళన ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళామూర్తులు, హిందూ బంధువులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లోవార్డు మెంబర్ నేతుల రాజేందర్, విడిసి ఉపాధ్యక్షులు ఓరుగంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# దశమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

### స్వామి వారికి పంచామృత అభిషేకం

### ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 26

ఆదివారం భానువాసరే వైశాఖ మాసం శుక్ల పక్షం దశమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం. సూర్య భగవానుని విశిష్టత ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. .ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచితంగా వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు



కట్టారు. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ వద్ద గట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోద్నాల శ్రీనివాస్, ట్రస్టీ గట్టు రాజేందర్, చెన్నూరి శ్రీధర్, సహాయ కోశాధికారి వద్ద గట్ట గోపి -స్వాతి,భారతాల రాజ సాగర్ -గీత, ఎలిమేళ్ల సత్యనారాయణ, వేముల శ్రీనివాస్ -మంజుల, భూమేష్ ,అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు పదోన్నతులతో బదిలీలు చేపట్టాలి

### టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 26

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం రాయికల్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులతో కూడిన బదిలీల ప్రక్రియను ఎటువంటి జాప్యం లేకుండా జనాభా లెక్కల అనంతరం జూలై మాసంలో చేపట్టాలనీ డిమాండ్ చేశారు. అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం ద్వారానే విద్యా వ్యవస్థలో మరింత ఉత్సాహంతో పని చేసే వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఖచ్చితంగా ఒక ప్రధానోపాధ్యాయుడి పోస్టును మంజూరు చేయాలి. పరిపాలనాపరమైన ఇబ్బందులు తొలగి, విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే ప్రాథమిక స్థాయి నుండే పటిష్టమైన నాయకత్వం అవసరమని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ లకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికీ పి ఆర్ సి అమలు చేయాలని కోరారు. మే 5న నిర్వహించే జిల్లా కేంద్ర నిరహార దీక్షలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం టి



ఆర్.టి.ఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా కటకం రమేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లె చిన్నయ్య, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బేతి సాయి కృష్ణ , రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అంగడి రవీందర్, రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్, నాయకులు రాజ్ కిశోర్, రమేష్ , సత్యనారాయణ , నాగభూషణం, సురేష్, మధు మండల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు టి ఆర్ టి ఎఫ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్‌లో ఘనంగా 'హిందూ సమ్మేళనం' ఆహ్వాన పత్రికల పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 26 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని 2 వ, 11వ వార్డులోతో పాటు మరిన్ని వార్డులలో హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న "హిందూ సమ్మేళనం" కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆదివారం ఇంటింటికీ తిరిగి మహిళలకు తిలక ధారణ చేస్తూ పంపిణీ చేశారు. ఈ నెల 28-04-2026 (మంగళవారం) రోజున స్థానిక శిశుమందిరంలో సాయంత్రం 5:30 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు ఈ ఆధ్యాత్మిక మహోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ.. హిందూ బంధువులందరూ ఈ సమ్మేళనంలో సకుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ?ముఖ్య వక్తలుగా శ్రీశ్రీశ్రీ రాధ మనోహర్ దాస్, శ్రీమతి మచ్చ జ్యోత్స్న శశిధర్, శ్రీ జిన్న సత్యనారాయణ రెడ్డిలు విచ్చేస్తున్నారు అన్నారు. కార్యక్రమంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, భజన సంకీర్తన, గోపూజ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి సభ్యులు ఎనుగందుల రమేష్, దాసరి గంగాధర్, తోపారపు రవి, ఎద్దండి రాజు రెడ్డి, బొడగం శ్రీకాంత్ రెడ్డి, కొక్కుల రంజిత్, నివేదితా రెడ్డి, లక్ష్మీ, రంజిత్ రెడ్డి, జలపతి రెడ్డి, సామల్ల సతీష్, అంజలి, శైలజ, చెంగిలి మహేష్, కొట్టూరి రమేష్, వివిధ వార్డుల సమితి సభ్యులు పాల్గొన్నారు.



# మల్లాపూర్ లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం ఫలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి కృషి

### నెరవేరిన ఉప్పల్ నియోజవర్గ ప్రజల కోరిక

### 100 పడకల ఆసుపత్రి కి భూమి పూజ



కాప్రా, వార్త మిర్రర్, ఏప్రిల్ 26 : మల్లాపూర్‌లో 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన భూమిపూజ కార్యక్రమం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మెరుగైన వైద్య సదుపాయాలు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం లోని పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు సమీపంలోనే అందించాలనే లక్ష్యంతో 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన



తరువాత అత్యాధునిక సదుపాయాలతో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అత్యవసర చికిత్స, ప్రసూతి సేవలు, సాధారణ వైద్య సేవలు, పరీక్షా కేంద్రాలు వంటి విభాగాలతో ఈ ఆసుపత్రి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఇ సునీత మాజీ కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, జేరిపోతుల ప్రభుదాస్, గొల్లూరి అంజయ్య, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, సాయి జన్ శేఖర్, వంజరి ప్రవీణ్ కరిపే, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 26

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ రాయికల్ పరిధిలోని మహితాపూర్, రామోజీపేట్, మూటపెల్లి, కొత్తపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అసిస్టెంట్ రిజిస్ట్రార్ అండ్ పర్సన్ ఇంచార్జీ సాయికుమార్, సర్పంచ్ లు తలారి నాగమణి-రాజేష్, బెజ్జంకి మోహన్, సంగెం కీర్తన-రమేష్, మీనుగు రాజగంగు-అంజయ్య లతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సంఘం సి.ఈ.ఒ. ఎలిగేటి రవి కుమార్, మాజీ డైరెక్టర్లు బేతి మోహన్ రెడ్డి , బోడ భూమరాజం, ఉపసర్పంచ్ లు వార్డు మెంబర్లు, రైతు నాయకులు, సంఘ సభ్యులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు



కాప్రా, వార్త మిర్రర్, ఏప్రిల్ 26

:శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతిని పురస్కరించుకొని ఘట్కేసర్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి స్పోర్ట్స్ ఏఈ దామోదర్ రెడ్డి శ్రీ వాసవి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రాష్ట్ర పండుగలు జాబితాలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని చేర్చడం హర్షదాయకమన్నారు . అమ్మవారి జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో నిర్వాహకులు , నాయకులు బచ్చు నగేష్ గుప్తా, రాయల శ్రవణ్ కుమార్ గుప్తా, పసుపునూరి కేదారేశ్వర గుప్తా, బచ్చు శ్రవణ్ కుమార్ గుప్తా, పసుపునూరు చంద్రశేఖర్ గుప్తా, రవ్వ శరత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# నూతన కలెక్టర్‌గా హేమంత కేశవ్ పాటీల్ బాధ్యతలు చేపట్టారు.

కల్వకుర్తి ఏప్రిల్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్‌కర్నూల్ జిల్లా 9వ కలెక్టర్‌గా ఐఏఎస్ అధికారి హేమంత కేశవ్ పాటీల్ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయన నియమితులయ్యారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో బదిలీ పై వెళ్తున్న కలెక్టర్ బాదావత్ సంతోష్ నుంచి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. హేమంత కేశవ్ పాటీల్ గతంలో జీహెచ్‌ఎంసీ ఎల్‌బీ నగర్ జోనల్ కమిషనర్‌గా సేవలందించారు. పరిపాలనా అనుభవంతో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం అత్యవసరమని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపడం తన లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లా పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా కృషి చేస్తామని నూతన కలెక్టర్ పేర్కొన్నారు.



# వైభవంగా శివలింగం, పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం....

కొండాపూర్ వార్త మిర్రర్ :

కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొండాపూర్ లో గల శ్రీ శ్రీ సాంబ శివ పరమేశ్వర చిన్న పెద్దమ్మ దేవాలయం పునప్రతిష్టపాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీ ఏ సీ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, దశరథ్, చింతకింది రవీందర్ గౌడ్,శశాంక్, మహేష్, నిర్మల మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని పుణ్యక్షేత్రంగా మార్చిన శ్రీ కంఠ మహేశ్వరస్వామి మహోత్సవం

## - ప్రత్యేక పూజలు చేసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి ఏప్రిల్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:– శ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి, సురమాంబదేవి, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మల గౌడ కుల దేవతల విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవం ఐదు రోజులుగా నిర్వహించిన అపూర్వమైన ఆధ్యాత్మిక వైభవంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ ఐదు రోజుల మహోత్సవం భక్తుల హృదయాల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు, గ్రామాన్ని పుణ్యక్షేత్రంగా మార్చింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. గౌడ కుల దేవతల పూజలు ఎంతో ప్రాముఖ్యత కలిగినవని, వాటిని భక్తి శ్రద్ధలతో కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు సమిష్టిగా పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేశారు. అన్నదాన కార్యక్రమాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కూడా పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. దేవతల కృపతో గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని, ప్రతి ఇంట్లో సుఖశాంతులు నెలకొనాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు, సహకరించిన



ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ సర్పంచులు పవన్ కుమార్ రెడ్డి, కృష్ణ రెడ్డి, రమేష్ రెడ్డి, యాదిరెడ్డి, సింగల్ విండో చైర్మన్ పట్టాభి తిరుమల్ రెడ్డి, నారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, జెల్ల యాదయ్య, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణలు

## - కవిత 'టీఆర్ఎస్'తో చర్చనీయాంశం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 26: తెలంగాణ రాజకీయ వాతావరణం తాజాగా కొత్త మలుపు తిరిగింది. కల్వకుంట్ల కవిత ప్రకటించిన "తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)" పార్టీ ఆవిర్భావం రాష్ట్ర రాజకీయాల్లో విశేష చర్చకు దారితీసింది. ఈ పరిణామం కేవలం కొత్త పార్టీ ప్రారంభంగా కాకుండా, ప్రాంతీయ రాజకీయాల్లో జరుగుతున్న అంతర్గత మార్పులకు సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవల భారత్ రాష్ట్ర సమితి లో వెలుగుచూసిన విభేదాలు ఈ పరిణామానికి పునాదిగా నిలిచాయి. ఉద్యమ దశలో ఉన్న సిద్ధాంతబలం అధికార దశలో తగ్గిందనే అభిప్రాయాలు, నాయకత్వ కేంద్రీకరణపై అసంతృప్తి, కొత్త రాజకీయ దిశపై భిన్నాభిప్రాయాలు---ఈ అంశాల సమాహారమే ఈ విడిపోవడానికి కారణమని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. "టీఆర్ఎస్" పేరును తిరిగి వినియోగంలోకి తీసుకురావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. తెలంగాణ ఉద్యమానికి గుర్తింపుగా నిలిచిన ఈ పేరు మళ్లీ ప్రజల భావోద్వేగాలకు దగ్గరవుతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఒకవైపు వారసత్వంపై హక్కు ప్రతిపాదనగా కనిపిస్తే, మరోవైపు ఉద్యమ స్ఫూర్తిని పునరుద్ధరించే ప్రయత్నంగా భావిస్తున్నారు. కవిత అవలంబిస్తున్న రాజకీయ వ్యూహం బహుముఖంగా ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. అధికారంలో ఉన్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పై పాలనాపరమైన విమర్శలు, బీఆర్ఎస్‌పై కుటుంబ ఆధిపత్యం, అవినీతి ఆరోపణలు, అలాగే భారతీయ జనతా పార్టీ పై ప్రాంతీయ స్వాభిమాన అంశాలపై విమర్శలు---ఈ మూడు దిశల్లో పోరాటాన్ని కొనసాగించే ప్రయత్నం కనిపిస్తోంది. ఈ కొత్త పార్టీ ప్రభావం కేవలం ఓటు విభజనకే పరిమితం కాకపోవచ్చని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. మహిళలు, యువత, గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యమ కాలం నుంచి ప్రభావితమైన వర్గాల్లో మార్పులు చోటుచేసుకుంటే రాజకీయ సమీకరణాలు మారే



అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్‌కు ఇది ఒకవైపు తక్షణ లాభం కలిగించే పరిస్థితిగా కనిపించినప్పటికీ, దీర్ఘకాలంలో సవాళ్లను సృష్టించే అవకాశం ఉంది. మరోవైపు బీజేపీకి ప్రాంతీయ భావజాల పునరుద్ధరణ కొత్త సవాలుగా మారవచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, కవిత ముందున్న సవాళ్లు తక్కువ కావు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలపరచడం, ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం, ఆర్థిక వనరుల సమీకరణ, నాయకత్వ విస్తరణ---ఈ అంశాలు పార్టీ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. మొత్తంగా ఈ పరిణామాన్ని తక్షణ రాజకీయ ఫలితాలకే పరిమితం చేయకుండా, దీర్ఘకాలిక మార్పుల కోణంలో చూడాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రాంతీయ రాజకీయాల్లో అంతర్గత ప్రజాస్వామ్యం, వారసత్వ రాజకీయాలపై ఇది కొత్త చర్చలకు దారితీయవచ్చని భావిస్తున్నారు.–

-- డా. జితేందర్ రావు తనుగుల, సీనియర్ జర్నలిస్టు

# లాలాపేటలో ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 26 : లాలాపేట ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు 108 కళశాలతో ఊరేగింపుగా శాంతినగర్‌లోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి టెంపుల్ చేరుకుని, అక్కడ వాసవీ మాతకు విశేష అభిషేకాలు, సామూహిక కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా వాసవీ మాత జయంతి నిర్వహించాలని నిర్ణయించినందుకు సంఘ సభ్యులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృసంఘం అధ్యక్షులు మడిపడగ శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు నేతి రాములు, ప్రధాన కార్యదర్శి ఇంగు వెంకటేశం, కోశాధికారి చిదిరి వీరభద్రయ్య, అదనపు కోశాధికారి నీల రమేశ్, యెనిశెట్టి కృష్ణ, కాపర్తి ఇంద్రయ్య, ముక్కాల రవిప్రకాష్, నేతి జయరాములు, నాగిళ్ల సింహం, ఎలగందుల లక్ష్మణ్ రావు, రాగిద్ది కిరణ్ కుమార్, ఎనిశెట్టి సూరి తదితరులు పాల్గొన్నారు. మహిళా విభాగం అధ్యక్షురాలు ఉప్పల లక్ష్మి, గౌరవాధ్యక్షురాలు ఇంగు వీణ, కోశాధికారి కోటపల్లి రమాదేవి, నేతి అంజమ్మ, మడిపడిగ అన్నపూర్ణ, యెనిశెట్టి అన్నపూర్ణ తదితరులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతినగర్‌లో వైశ్యసంఘం స్థలంలో వాసవి



కన్యకా పరమేశ్వరి టెంపుల్ నిర్మాణానికి సహకరించాలని గౌరవాధ్యక్షులు నేతి రాములు సభ్యులను కోరారు.

# శ్రీయుగ ఎన్‌క్లేవ్‌కు నూతన కమిటీ ఎన్నిక

కాప్రా, వార్త మిర్రర్, ఏప్రిల్ 26 : కాప్రా సాకేత్ లోని శ్రీయుగ ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు రాబోయే కాలానికి నూతన గవర్నింగ్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోపిరెడ్డి మాల్యాద్రి రెడ్డి (జీఎంఆర్) ఉపాధ్యక్షుడిగా టి.ఎన్. సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిగా కొచెర్లకోట శ్రీకాంత్, కోశాధికారిగా పదమటి వెంకట రాంప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా అరుపుల నర్సిములు ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా వర్ధని నాగరి రజిత, సైనీ అభిలాష్, కుప్పాని సురేష్, జవల్కర్ హరిప్రసాద్ ఎంపికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎన్‌క్లేవ్‌లో మౌలిక సదుపాయాల మెరుగుదల, భద్రత, పారిశుద్ధ్యం, నివాసుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. అందరి సహకారంతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.



# జోరందుకున్న అక్రమ నిర్మాణాలు...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : అక్రమ నిర్మాణాలపై పిర్యాదులు అందితే వెంటనే చర్యలు ఉంటాయని, బిల్డరులు పరిమితులు దాటకుండా పారదర్శకంగా నిర్మాణాలు చేపట్టాలని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ఆదేశాలు బేఖాతరు చేస్తూ బిల్డింగు ల నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్న పట్టించుకోని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు సిబ్బంది. ఫిర్యాదులు చేస్తే తక్షణమే చర్యలు తీసుకోవాలని జి హెచ్ ఎం సి ఉన్నత అధికారుల మాటలు నీటి మూటలేనా అని స్థానిక ప్రజలు వాపోతున్నారు. హైటెక్ సిటీ కి అత్యంత సమీపంలో ఉన్న శ్రీ రామ్ నగర్ కాలనీ, రాఘవేంద్ర, రాజరాజేశ్వరి కాలనీలో మరియు మాదాపూర్ డివిజన్ తదితర ప్రాంత్రాలలో పిర్యాదులు చేసిన బుట్ట దాఖలు చేయడం గమనార్హం తక్షణమే చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాల జోరు తో బోర్ నీరు అడుగంటి ట్యాంకర్ ల పై ఆధారపడాల్సిన పరిస్థితి ఉత్పన్నమయ్యింది అని అలాగే పార్కింగ్ సౌకర్యం లేకుండా భవనాలు నిర్మిస్తున్న పట్టించుకొక పోవడం తో రోడ్ల మీద పార్కింగ్ లు, ట్రాఫిక్ సమస్యలు, పరిమితికి మించి నివాసం ఉంటున్న ప్రజల దైనందిన కార్యక్రమాలు అధికం అవడం తో డ్రైనేజీ పొంగి పొర్లి రోడ్ల పై పారి దుర్గంధం వెదజలుతున్నాయి అని కాబట్టి గతంలో శ్రీ రామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ అక్రమ నిర్మాణాలపై, హాస్టల్ నిర్వాహకుల పై పిర్యాదులు చేయడం బహిరంగ నిరసన కార్యక్రమం ను సైతం చేపట్టారు. ప్రజల ప్రయోజనం కోసం జి హెచ్ ఎం సి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేశారు.







# సుర్ణగంటి నరసమ్మ దశదిన కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 26:– మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మాజీ సర్పంచ్, బడంగ్‌పేట్ 28వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సుర్ణగంటి అర్జున్ తల్లి స్వర్గీయ సుర్ణగంటి నరసమ్మ దశదిన కార్యక్రమం పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్‌లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నరసమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.



# ఘనంగా సాంబ శివ పరమేశ్వర చిన్న పెద్దమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం....

కొండాపూర్ వార్త మిర్రర్ : లో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ సాంబ శివ పరమేశ్వర చిన్న పెద్దమ్మ దేవాలయ విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కొండాపూర్ ప్రాంతంలో ఇంతటి భవ్యమైన దేవాలయాన్ని నిర్మించి, శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్టాపన చేయడం మన ధర్మ రక్షణలో ఒక గొప్ప అడుగు. భక్తిభావం పెంపొందించే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. ఈ ఆలయం స్థానిక భక్తులకు ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు.





# వైభవంగా శివలింగం, పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం....

కొండాపూర్ వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొండాపూర్ లో గల శ్రీ శ్రీ సాంబ శివ పరమేశ్వర చిన్న పెద్దమ్మ దేవాలయం పునప్రతిష్టపాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీ ఏ సీ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, దశరథ్, చింతకింది రవీందర్ గౌడ్, శశాంక్, మహేష్, నిర్మల మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# కీసర లో అంబేద్కర్ విగ్రహనికి అవమానం

## నిందితుల అరెస్ట్ చేసిన కీసర పోలీసులు

కీసర, వార్త మిర్రర్, ఏప్రిల్ 26 : కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్రె గణేష్ ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ ఆధ్వర్యంలో 220 జ్ఞాన మాల కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, మహానాయకుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఇటీవల అవమానం చేసిన నిందితులపై కీసర పోలీసులు తీవ్ర చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ నెల ఏప్రిల్ 17న కొమ్ము సుదర్శన్ కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు కు జరిగిన అమానుష ఘటనపై పిర్యాదు చేశారు. కీసర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేసిన నిందితులను సీఐ ఆంజనేయులు అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ (ప్రత్యేక అట్రాసిటీలు) చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు బక్కని నర్సింగ్ రావు, సుజాత రామారం,మంచాల పెంటయ్య ,మొరుగు రవీందర్ ,కొమ్ము సుదర్శన్ ,దాయర శ్రీనివాస్ ,

**తుడుం శ్రీనివాస్, బక్కని కుమార్, కొమ్ము రవి,**

గోరంటి ప్రవీణ్ ,సుమన్ బన్నీ ,పెయింటర్ అంజి ,మొరుగు తిరుమల్ ,మొరుగు లింగం,శీలం మల్లేష్, కీసర బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు పులిపాక తిరుపతి, కోశాధికారి రొండ్ల మహేష్,రవి తదితరులు పాల్గొన్నారు.